## ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి:అదనపు కలెక్టర్ కే.సీతారామారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.సీ తా రామారావు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఐ.డీ.ఓ.సి ప్రజావాణి హాల్‌లో డీఆర్డీఎ పీడీ నర్సింగ్‌రావు, సీపీఓ భూపాల్‌రెడ్డిలతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులను ఆయన స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్



పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యలు పరిష్కరించడంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లాలని తెలిపారు. మొత్తం 92 ఫిర్యాదులు వచ్చాయని, అందులో 65 ఫిర్యాదులు ధరణికి సంబంధించినవి కాగా 27 ఫిర్యాదులు బీసీ వెల్ఫేర్ డీఆర్‌డీఓ పంచాయతీ రాజ్ రెవెన్యూ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, ఈడియం నరేష్, ధరణి ఆపరేటర్లు, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటా...

**-అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**అచ్చంపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిరంతరం నా గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గంలోని హాజీపూర్ చౌరస్తా సమీపంలోని రైస్ మిల్లులో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని పార్టీ కోసం, నా గెలుపు కోసం ఎంతో కష్టపడి పనిచేశారని, నియంత పాలనలో అదరకుండా, బెదరకుండా నమ్ముకున్న జెండాను విడువకుండా అహర్నిశలు పార్టీ కోసం పనిచేసి 50వేల మెజార్టీతో అభ్యర్థి గువ్వల బాలరాజును ఓడించిన ప్రతి కార్యకర్తకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడి ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ప్రజలందరికి సురక్షితమైన ప్రజా పాలనను అందించి ప్రజల సేవకుడిగా ఉంటానని ఆయన అన్నారు. అచ్చంపేట అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించి నమ్మిన కార్యకర్తలు, ప్రజలను ఒమ్ము చేయకుండా కలిసి కట్టుగా పనిచేసి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చుకుందామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి స్పందన కరువు..



**ఉప్పునుంతల, డిసెంబరు 18 ప్రభాతవార్త :** ప్రజల సమస్యల కోసం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి స్పందన కరువైంది. మండల ప్రజలు గతంలో నిర్వహించిన ప్రజావాణిలో పెట్టుకున్న ఆర్జీలకు సమాధానం లేకపోవడంతో ఉపయోగం లేదని ప్రజలు భావించి ప్రజావాణి పట్ల మొగ్గుచూపడం లేదు. గత ప్రభుత్వాలలో ఎన్నిసార్లు సమస్యలపై విన్నవించుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు ఏమాత్రం స్పందన లేదని భావించిన మండల ప్రజలు ప్రజావాణి పట్ల చొరవ చూపడం లేదు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యలపై పెట్టిన ఆర్జీలపై స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఉపతహసిల్దార్ సరస్వతి,ఎంపిడిఓ కార్యాలయం సూపరింటెండెంట్ అమిదొద్దిన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బిపాషా, ఐకెపి ఎపిఎం సైదులు, పవువైద్యాధికారి నరెందర్, తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది అబ్రహార్, ఎమ్మార్సీ నుంచి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించాలి



**బిజినేపల్లి, డిసెంబరు 18 ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు నిండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా బిఎల్‌ఓలు కృషి చేయాలని తహసిల్దార్ జనుంపల్లి శ్రీరాములు సూచించారు. ఎంపిడిఓ కార్యాలయంలో బిఎల్‌ఓలకు సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసిల్దార్ మాట్లాడుతూ నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల తొలగింపు, చేర్పులను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.ఓటరునమోదుపై బిఎల్‌ఓలకు శిక్షణ నిర్వహించి మాట్లాడారు. 2024లో నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల కోసం బూత్‌ల వారిగా 18 ఏండ్లు నిండిన వారిని నూతన ఓటర్లుగా నమోదు చేయడంతో పాటు రెండుచోట్ల ఓటుహక్కు ఉన్నవారి ఓటును, డబుల్ ఓటు నమోదు ఉన్న వారిని, చనిపోయిన వారి ఓట్లను గుర్తించి తొలగించడానికి అవసరమైన మార్గదర్శకాలను ఆయన వివరించారు. 2024 జనవరి 5 వరకు ఓటర్ల నమోదు, తొలగింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రజలు తమ ఓటుహక్కులో మార్పులు, చేర్పులు చేసుకోవాలంటే సంబంధిత పోలింగ్ బూత్ అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో నాయబ్ తహసిల్దారు రాజ్‌కుమార్, ఎంఆర్ఐ బాలరాజు, ఏఎస్ గోపి, బిజనపల్లి, తిమ్మాజిపేట మండలాల బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు...

**స్కాన్ అండ్ లర్న్ డిజిటల్ పాఠ్య పుస్తకాల అందజేత...**



**వెల్దండ, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని, విద్యార్థులు ఆ దిశగా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో సోమవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రూపొందించిన స్కాన్ అండ్ లర్న్ డిజిటల్ కాంటెంట్ పుస్తకాలను డీసీసీ ఉపాధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలతో కలిసి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ చదువులకు దీటుగా మారుతున్న ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు అందిస్తున్నామని, ప్రస్తుత టెక్నాలజీకి అనుకూలంగా మన పాఠ్య పుస్తకాల్లో ఉన్న సబ్జెక్టును లెసెన్ వైజ్‌గా విజభించి ఒక్కో లెసెన్‌కు క్యూర్ కోడ్ విభజించి వీడియో రూపంలో వచ్చే విధంగా తయారు చేశామన్నారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పలత, వైస్ ప్రిన్సిపల్ రాధాకృష్ణ, నాయకులు రషీద్, లోక్యనాయక్, మాజీ సర్పంచ్ రామచంద్రయ్యతో పాటు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన కస్తూర్బా గాంధి విద్యాలయం లింగాల విద్యార్థినిలు

**లింగాల, డిసెంబరు 18 ప్రభాతవార్త :** సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ 2023 పోటీలకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన పోటీల్లో లింగాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధి బాలికల పాఠశాల నుండి నలుగురు విద్యార్థినిలు ఎంపికైనట్లు ఎస్ఓ శారద సోమవారం తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన నలుగురు విద్యార్థినిలు సుజాత, చిన్నారి, నందిని ప్రథమ బహుమతి అందుకోగా వసంత అనే విద్యార్థిని ద్వితీయ బహుమతి గెలుపొందారు. సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో ఎంపికైన విద్యార్థినిలు జాతీయస్థాయి ఫిబ్రవరి 8న వైజాగ్‌లో జరిగే క్రీడల్లో పాల్గొంటారని,ఎంపికైన విద్యార్థినిలకు పాఠశాల ప్రత్యేకఅధికారి శారద, కరాటేమాస్టారు ముఖేష్,పిఈటి పద్మ, అధ్యాపకుల బృందం విద్యార్థి నిలు అభినందించారు.

## మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలి:ధర్మసమాజ్ పార్టీ

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 18 ప్రభాతవార్త :** జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి తెల్లరేషన్‌కార్డు ఉన్న మహిళలకు మాత్రమే ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆటో డ్రైవర్లకు ప్రతినెల రూ. 3 వేలు ఇవ్వాలని అదేవిధంగా తెల్లరేషన్‌కార్డు ఉన్న కుటుంబాన్ని పోషించే ఇంటి యజమాని పురుషునికి కూడా ఉచిత బస్సు సౌకర్యం, కల్పించాలని ప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ ఈశ్వర్, మక్తల్ అసెంబ్లీ అభ్యర్థి ఎం.దశరథ్‌కుమార్ (అడ్వకేట్), మక్తల్ మండల నాయకులు గువ్వల శివరాజ్ పాల్గొన్నారు.



# విశ్వాసం కోల్పోయావు... విశ్రాంతి తీసుకో...

**-అచ్చంపేట ప్రజలు నిన్ను విస్మరించారు...**
**-కులాల మధ్య కుంపటి పెట్టి ప్రజల మధ్య గొడవలు సృష్టించావు**
**-నల్లమల్లలో రజకారుల పాలనను గుర్తు చేశావు.**
**-అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ




అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ సభ్యులు

**అచ్చంపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**ప్రశాంతమైన అటవీ ప్రాంతంలో జీవిస్తున్న నల్లమల్ల ప్రజలు నమ్మితే ప్రాణమిచ్చేందుకు సిద్ధంగా ఉంటారు కానీ ఆ ప్రజల అమాయకత్వంతో ఆడుకొని భయభ్రాంతులకు గురి చేసి అక్రమ కేసులు బనాయించి రజకారుల పాలనను గుర్తు చేసి పెట్టిన ఇబ్బందులతో నల్లమల్ల ప్రాంత ప్రజల విశ్వాసాన్ని కోల్పోయావని, ఇక విశ్రాంతి తీసుకో అంటూ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు హితవు పలికారు. సోమవారం అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అచ్చంపేట ప్రజలు ఇంకా ఆదరిస్తారని అనుకోవడం పొరపాటేనని, బీఆర్ఎస్ పాలనలో మీ పార్టీ కార్యకర్తలను, నాయకులను క్యాంప్ కార్యాలయంలో పెట్టి కొట్టిన సంగతి మరిచిపోయావా అంటూ పోలీసులను అధికారంతో వినియోగించుకొని సొంత పార్టీ కార్యకర్తలపై లాఠీ చార్జ్ చేసి భయభ్రాంతులకు గురి చేసిన విషయాన్ని ఈ ప్రాంత ప్రజలు గుర్తించి 50వేల మెజార్టీతో నన్ను గెలిపించారని, ఇక నీ ఆటలు అచ్చంపేటలో సాగవని, అచ్చంపేట ప్రజలు నీపై కోపోగ్రస్తులై ఉన్నారని తెలుసుకున్న పోలీసులు వెల్దండ వద్ద నీ క్షేమం కోసం అరెస్ట్ చేశారనే విషయాన్ని మరిచిపోవద్దని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో నన్ను అక్రమంగా అరెస్ట్ చేయించారని నిందలు వేయడం సబబు కాదని, సీఎం రావాల్సిన అవసరం లేదు.. మేము సరిపోమా అంటూ ఆయన ప్రశ్నించారు. 1962 నుంచి నేటి వరకు 50వేల మెజార్టీతో ఏ ఒక్క ఎమ్మెల్యే గెలువలేదని, నీపై ఉన్న ఆక్రోశం, ఆక్రందనలతో ఈ ప్రాంత ప్రజలు నన్ను గెలిపించుకొని ఈ ప్రాంత అభివృద్ధి కోసం బాటలు వేస్తున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. 9 సంవత్సరాల పాలనలో అక్రమ సంపాదనకు అలవాటు పడి అటవీ ప్రాంతంలో ఉన్న పురాతన దేవాలయాలను నీ అనుచరులతో కలిసి తవ్వకాలు జరిపించి అందిన కాడికి దండుకున్నది నీవు కాదా ఎమ్మెల్యే ప్రశ్నించారు. అటవీ ప్రాంతంలో అనుమతులు లేవన్న అటవీశాఖ అధికారులపై దౌర్జన్యంగా చేయి చేసుకోవడం, జిల్లా పరిషత్ సమావేశంలో తోటి ఎమ్మెల్యేపై చేయి చేసుకొని రాష్ట్రంలోనే అచ్చంపేట ప్రాంత ఖ్యాతిని దిగజార్చిన విషయం మరిచిపోయావా అంటూ ఎమ్మెల్యే దుయ్యబట్టారు. అచ్చంపేట ప్రజలు నీపై కోపంగా ఉన్నారని, కులాల మధ్య చిచ్చు పెట్టి అన్నదమ్ముల్లా మధ్య గొడవలను సృష్టించి ప్రశాంతమైన నల్లమల్ల ప్రాంతంలో అలజడులు రేపేందుకు కుట్రలు, కుతంత్రాలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి అమడదూరంగా మార్చిన ఘనత నీకే దక్కిందని ఆయన అన్నారు. ఎన్నికల ఫలితాలు విడుదల కాక ముందే క్యాంప్ కార్యాలయంలో ఉన్న సామాగ్రిని అనుచరులతో డీసీఎంలో అప్రజాస్వామికంగా తరలించడమేమిటని ఆయన ప్రశ్నించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెలే వంశీకృష్ణను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్, గౌరి శంకర్, తదితరులు ఉన్నారు.

## జీన్గరాలలో మారుమోగిన అయ్యప్పనామస్మరణ..

**-భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ**



**దేవరకద్ర,డిసెంబరు 18 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం జీన్గరాలలో సోమవారం అయ్యప్పనామస్మరణ మారుమోగింది. జీన్గరాలలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీంతో అయ్యప్పస్వాములతో పాటు గ్రామప్రజలు భక్తిపారవశ్యంతో పులకించిపోయారు. స్థానిక ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద ఈ అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవకార్యక్రమాన్ని సర్పంచ్,కన్నెస్వామి శ్యాంసుందర్‌రెడ్డి ఏర్పాటు చేశారు.సాంప్రదాయరీతిలో ఈపూజా కార్యక్రమం నిర్వహించారు.జనార్ధన్ గురుస్వామి అధ్వర్యంలో ఈ పూజ నిర్వహించారు.ఈపూజకార్యక్రమానికి అయ్యప్పభక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు.గ్రామస్థులు కూడ అధికసంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా శాస్త్రోక్తంగా పలు పూజలు నిర్వహించారు. స్వామివారి ధర్మశాస్త్రను శోభాయమానంగా అలంకరించి పూజ కార్యక్రమాన్ని నిర్వహించా రు.

**అయ్యప్పస్వామికి అభిషేకాలు..**దేవరకద్ర మండలం జీన్గరాలలో అయ్యప్పస్వామి పడిపూజ సందర్భంగా స్వామి వారికి తేనె,పంచామృతాభిషేకం,నెయ్యి,పాలు,టెంకాయనీళ్ళు,పెరుగు,చక్కెరలతో అయ్యప్పస్వామికి వివిధ అభిషేకాలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో స్వామివారిని కొలిచారు. ప్రముఖ గాయకుడు శ్రీను పాడిన భక్తిపాటల మధ్య ఈ పవిత్ర తతంగాన్ని నిర్వహించారు. పూజ సందర్భంగా అయ్యప్పస్వామి విగ్రహాన్ని రకరకాల పూలతో సర్వాంగసుందరంగా అలంరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్పస్వాములు పలు పూజలు నిర్వహించి తన్మయం చెందారు. పూజ అనంతరం అయ్యప్పస్వాములకు భిక్ష(అన్నదానం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి అయ్యప్పస్వాములు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్పస్వాములు భక్తిగీతాలు అలపిస్తూ భక్తిపారవశ్యంతో పులకించిపోయారు. దీంతో దేవరకద్రలో ఒక్కసారిగా పవిత్రవాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన అయ్యప్పస్వాములతో పాటు వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్పస్వాములు,భక్తులు,అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీలో లోయర్ అండ్ హైయర్ టెక్నికల్ కోర్సు

**పరీక్షకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోండి :డీఈఓ గోవిందరాజులు**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీలో లోయర్ అండ్ హైయర్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా యందలి 7వ తరగతి ఎగ్జామినేషన్‌లో ఉత్తీర్ణత సాధించిన వారు లోయర్ గ్రేడ్ టెక్నికల్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని, లోయర్ గ్రేడ్ టెక్నికల్ పరీక్ష లేదా లోయర్ గ్రేడ్కు సరిసమానమైన టెక్నికల్ పరీక్ష పాసై వారు సంబంధిత గ్రేడ్‌లో హైయర్ గ్రేడ్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని 2024 సంవత్సరం ఫిబ్రవరిలో నిర్వహించే పరీక్షకు అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ పరీక్షలకు హాజరు కావాలనుకునే అభ్యర్థులు డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.బీఎస్ఈ. తెలంగాణ.గౌట్.ఇన్ అను వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డౌన్‌లోడ్ చేసిన వెబ్ ధరఖాస్తులను జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల అండ్ బోర్డులు జారీ చేసిన ఉత్తీర్ణత సర్టిఫికెట్లు కలిగి ఉన్న అభ్యర్థులు అకాడిక్ లేదా టెక్నికల్ క్వాలిఫికేషన్లు ఉన్న వారు తెలంగాణ, హైదరాబాద్‌లోని ప్రభుత్వ పరీక్షల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 29వ లోపు జిల్లా విద్యాధికారులకు డ్రాయింగ్ లోర్ రూ.100లు, హైయర్‌కు రూ.150లు, వెబ్ ధరఖాస్తు ఫారమ్‌కు అందజేయాలన్నారు. టైలరింగ్ లోయర్ రూ.150లు, హైయర్ రూ.200లు, లేట్ రూ.50లతో జనవరి 5వ తేదీలోపు ఫీ చెల్లించిన మరుసటి రోజు ఆన్‌లైన్‌లో సమర్పించిన ధరఖాస్తు ఫారాన్ని డీఈఓ కార్యాలయంలో నార్‌కర్నూల్ నందు సమర్పించాలని డీఈఓ తెలిపారు.

## విజయవంతమైన గ్రహణ మొర్రి శ్రస్త చికిత్స స్క్రీనింగ్ క్యాంపు...



**అచ్చంపేట,డిసెంబర్18 ప్రభాతవార్త:**సమగ్రశిక్ష,తెలంగాణ మరియు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ఆసుపత్రి వారిసౌజన్యంతో డాక్టర్ ముకుందరెడ్డి ఆ ధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పట్టణంలోని భవిత కేంద్రం నందు జిల్లా విద్యాశాఖ సోమవారం గ్రహణ మొర్రి శస్త్ర చికిత్సల కొరకు ఉచిత స్క్రీనింగ్ క్యాంపు నిర్వ హించారు. ఈ క్యాంపులో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు మాట్లాడుతూ 6 నెలల నుంచి 50 సంవత్సరాల వయస్సు కలిగిన గ్రహణ మొర్రి బాధితులకు బవసతారకం ఆసుపత్రి వారు ఉచిత వైద్య సేవలను అందించడం అభినందనీయమన్నారు. శస్త్ర చికిత్స ద్వారా ఎంతో మంది పిల్లలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. అనంతరం విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బర్పటి వెంకటయ్య మాట్లాడుతూ జన్యుపరమైన ఇబ్బంది వల్ల కలిగే ఈ సమస్యకు శాస్త్ర చికిత్సతో చక్కని పరిష్కారం లభిస్తుందన్నారు. అనంతరం బసవతారకం ఆసుపత్రి వైద్యులు జోషి, రాజేష్‌లు బాధితులకు పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స అవసరమైనటువంటి వారిని గుర్తించి వారికి శస్త్ర చికిత్సలు నిర్వహించే తేదీలను తెలిపారు. ఆపరేషన్లను హైదరాబాద్‌లోని బసవతారకం ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర్లశెట్టి, సమ్మిళిత విద్యా రిసోర్సు పర్సన్లు ప్రకాష్, రాజవర్ధన్, రాఘవేందర్, రాజేందర్, మంజుల, విద్యార్థులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును నిర్బంధంలోకి తీసుకున్న పోలీసులు



వెల్దండ పోలీస్‌స్టేషన్‌లో గువ్వల బాలరాజు దంపతులు

**వెల్దండ,డిసెంబర్18 ప్రభాతవార్త:**హైదరాబాద్‌నుంచి తన వాహనంలో అచ్చంపేటకు బయలుదేరి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, గువ్వల అమలను వెల్దండ మండల కేంద్రంలో పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీస్‌స్టేషన్ ముందుకు చేరుకొని నిర్బందించిన గువ్వల బాలరాజును వదిలి పెట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ భైఠాయించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో గువ్వల బాలరాజు మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం అంబటిపల్లిలో నిర్వహిస్తున్న దైవ కార్యక్రమ ప్రారంభోత్సవాలకు వెళ్తున్న నన్ను, నా సతీమణిని అక్రమంగా నిర్బందించడమేమిటని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కులాలు, మతాల పేరిట రాజ్యాన్ని ఏలాలని చూస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. రౌడీలు, గుండాలతో తనను ఎదుర్కోవాలని చూసిన ఏ నాడు బయపడలేదని, మమ్మల్ని నియంత్రించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, వారి ఆటలు సాగవన్నారు. అక్రమ అరెస్టలతో ఏమి సాధించలేరన్నారు. సీఐ సోమ నర్సయ్య మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును నిర్భందంలోకి తీసుకోవడమైందని, సోమవారం అచ్చంపేట నియోజకవర్గంలోని హాజీపూర్ వద్ద ఎమ్మెల్యే వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజులు ఒకేసారి కార్యకర్తలతో కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల శాంతిభద్రతలు అదుపు తప్పకుండా ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం గువ్వల బాలరాజు దంపతులను పోలీస్ వాహనంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి తీసుకెళ్లి వదిలిపెట్టారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, సూర్యప్రకాష్‌రావుతో పాటు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## భూమిలోని సహజ పోషకాలను వినియోగించుకోవాలి..




వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

**బిజినేపల్లి, డిసెంబరు 18 ప్రభాతవార్త :** భూమిలో సహజంగా లభించే పోషకాలను వినియోగించుకొని రసాయన ఎరువులకు పెట్టే పెట్టుబడిని రైతులు తగ్గించుకోవాలని కెవికె కో ఆర్డినేటర్ డా. టి. ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఖానాపూర్‌లో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న భసార పరీక్షా పత్రాల పథకం ద్వారా రైతులు తమ పొలాల్లోని మట్టిని సేకరించి భూసార పరీక్షలు చేయించుకొని లోపించిన పోషకాలను మాత్రమే అందించడం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గడంతో పాటు నాణ్యమైన పంట దిగుబడితో అధిక లాభాలను పొందవచ్చని వివరించారు. అనంతరం మనసంకల్పం వికసిత్ భారత్ ప్రతిజ్ఞనను రైతుల చేత చేయించారు. అలాగే సంకల్ప యాత్ర వాహనంలోని దృష్యా మాధ్యమం ద్వారా ప్రధానమంత్రి నరెంద్రమోడీ సందేశాన్ని వినిపించారు. వారి వెంట పాలెం యుబిఐ బ్యాంకు మేనేజర్ సందీప్‌కిరణ్, కెవికె శాస్త్రవేత్తలు రామకృష్ణ, వెంకటేష్, రఘు, రైతులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని సన్మానించిన అంజన్నయాదవ్



**దేవరకద్ర,డిసెంబరు 18 ప్రభాతవార్త:** సిద్దిపేట నుండి 7వ సారి ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును సోమవారం లాల్‌కోటకు చెందిన కెంగూరి అంజన్నయాదవ్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హైద్రాబాద్‌లోని మాజీ మంత్రి హరీష్‌రావును స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి ఈ సన్మానం చేశారు.అలాగే శాలువా కప్పి పూల బోకేతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో లాల్‌కోట కెంగూరి అంజన్నయాదవ్‌తో పాటు టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్, ప్రధాన కార్యదర్శి రంజిత్‌కుమార్,దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మెన్ లాల్‌కోట బలిజేరాము తదితరులు పాల్గొన్నారు.

## మల్దకల్ బ్రహ్మోత్సవాలలో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను అనుమతి లేదు

**మల్దకల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** ఈనెల 17 నుండి ప్రారంభమైన మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు పెట్టరాదని మల్దకల్ గ్రామ పంచాయితీ తీర్మానం చేసినట్లు గ్రామ సర్పంచు యాకోబు, ఈవో మాబి తెలిపారు. కేవలం దేవాలయంకు సంబంధించిన ఆహ్వాన ఫ్లెక్సీ మాత్రమే ఉంటుందని మిగతా రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని వారు తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఫ్లెక్సీలను కడితే వాటిని తొలగించడం జరుగుతుందని వారు వివరించారు.

## దమగ్నపూర్‌లో ఉర్సు ఉత్సవాలు

**దర్గాలో ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్**



**చిన్నచింతకుంట, డిసెంబరు 18 ప్రభాతవార్త :** మండలంలోని దమగ్నపూర్ గ్రామంలో హజ్రత్ మహబూబ్ సుభాహానీ ఉర్సు ఉత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం ఉర్సు ఉత్సవాలలో పాల్గొని దర్గాలో ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉర్సు ఉత్సవాలను మండల ప్రజలు కులమ తాలకతీతంగా సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉర్సు ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల ధరఖాస్తుల ఆహ్వానం...



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో వృక్షశాస్త్రం సబ్జెక్టు బోధించడానికి అభ్యర్థులు ఈ నెల 20వ తేదీ సాయంత్రం 4.30గంటల వరకు ధరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు ఎం.ఎస్.సీ బోటని పూర్తి చేసి ఉండి, కనిష్ఠంగా 55శాతం మార్కులు కలిగి ఉండాలని మరియు నెట్, సెట్, పీహెచ్‌డీ కలిగి ఉన్న అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ఇంటర్వ్యూ తేదీని ఫోన్ ద్వారా తెలియపర్చడం జరుగుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఆశాదీప్‌రెడ్డి



**కల్వకుర్తి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకులు ఆశాదీప్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివా సంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆశాదీప్‌రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియో జకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కృషిచేస్తారని, తాండ్ర గ్రామానికి సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించామని తెలిపారు.సీఎంను కలిసిన వారిలో సూదిని రాంరెడ్డి, కాయితీ సాయిరెడ్డి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

## ఓటర్ల సౌకర్యం పలు పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులకు ప్రతిపాదనలు : జిల్లా కలెక్టర్

మొదటిపేజీ తరువాయి భాగం..

పోలింగ్ కేంద్రాల వివరాలతో కూడిన ప్రతిపాదనలపై రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్షుణ్ణంగా చర్చించారు. 1400 పైగా ఉన్న ఓటర్లు కలిగిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు, కొత్తగా ఏర్పడిన కాలనీల పరిధిలో కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు, రెండు కిలోమిటర్లు అంతకంటే ఎక్కువ దూరంలో పోలింగ్ స్టేషన్లు ఉన్న ప్రాంతాలను గుర్తిస్తూ కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మార్పులు, చేర్పులు జరిగిన పోలింగ్ కేంద్రాల గురుంచి ఓటర్లకు తెలిసేలా చేయాలనీ సూచించారు. ఈ సందర్బంగా రాజకీయ పార్టీ ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలపై కలెక్టర్ వారికి అవగాహన కల్పిస్తూ, సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, సి సెక్షన్ సుపరిండెంట్ నరేష్, తాసిల్దార్ మంజుల, విజయ్ కుమార్, రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మం అధర్మంకు జరిగిన ఎన్నికల్లో అధర్మం గెలిచింది

- మాజీ మంత్రిపై చేస్తున్న ఆరోపణలను 100 రోజుల్లో నిరూపించాలి లేకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- కాంట్రాక్టర్‌గా పని చేస్తున్న సమయంలో మాజీ మంత్రిని తప్పుడుదోవ పట్టించి అవినీతి చేసింది ప్రజలందరికి తెలుసు..
- ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి రోడ్ల విస్తరణను పూర్తి చేయండి : బిఆర్ఎస్ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 18,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో క్యాంపు కార్యాలయం కాదు ప్రజా భవన్ అంటూ గొప్పలు చెప్పుకుంటూ ఓడిపోయిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై వ్యక్తిగత దూషణలు చేస్తూ అహంకారిగా ఎమ్మెల్యే మాట్లాడారని, ఇటీవల నియోజకవర్గంలో అధర్మానికి ధర్మానికి జరిగిన శాసనసభ ఎన్నికల్లో అధర్మం గెలిచిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టుయాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటి చైర్మన్ రమేష్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్‌లు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గంకు రాష్ట్రంలో ప్రత్యేక పేరు ఉందని గతంలో పని చేసిన పాలకులు ఎన్నికల సమయంలో మాత్రమే ఆరోపణలు ఉండేవని ఎన్నికల అనంతరం ప్రజల అభివృద్ధి దిశగా తమ తమ వంతుగా ఫోటి పడి పని చేసుకుంటుపోయారు తప్ప ఏనాడు వ్యక్తిగత దూషణలను చేయలేదని అలాంటి చరిత్ర ఉన్న నియోజకవర్గంలో ప్రజలందరు ఆశ్వీరదించి గెలిచిన తరువాత ఎమ్మెల్యే ఇప్పటి కూడా వ్యక్తి గత దూషణలు మాట్లాడడం దారుణంగా ఉందన్నారు. ప్రోటోకాల్స్ గురించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులు లేకుండా గృహప్రవేశం చేయడం ఏంటిందని వారు ప్రశ్నించారు. మాజి మంత్రి నిరంజన్ రెడ్డి భూకబ్జాలు ఇలా ఎన్నో ఆరోపణలను గత ఆరు నెలలుగా చేస్తున్నారని ఇప్పటి వరకు ఒక్కటికూడా నిరూపించలేక పోయారని రాబోయే 100 రోజుల్లో చేసిన తప్పుడు ఆరోపణలను నిరూపించాలని లేనియెడల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. నల్లచెరువు కాంట్రాక్టర్‌గా పనిచేసిన తమరు రూ 8 కోట్లు ఉండగా రూ 11కోట్లు ఎందుకు పెంచారు, నల్ల చెరువులోని మట్టి ఎక్కడికి పోయింది, కట్టకు ఎక్కడి నుండి మట్టి తెచ్చారు, బుద్దారం రైట్, లైఫ్ట్ కెనాల్, కర్ణెతండా ఇలా కాంట్రాక్టర్ చేసిన ప్రతి పని విషయంలో మాజి మంత్రి నిరంజన్‌రెడ్డిని తప్పుదోవ పట్టించిఅవినీతిని పాల్పడింది తమరేనని వారు విమర్శించారు. మాజి మంత్రి దగ్గరుండి వచ్చిన ప్రతి కాంట్రాక్టర్ పని చేసుకుని తిన్నింటి వాసాల లెక్క పెట్టింది మీరు కాదా అని వారు ప్రశ్నిం చారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో వలసలు తగ్గి ప్రజలందరు సంతోషంగా ఉండాలంటే అది తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే సాధ్యమవుతుందని నమ్మి ఉమ్మడి పాలమూరు జిల్లాలో తొలి జెండాను ఎత్తుకుని ఎన్నో పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధనలో కీలకపాత్ర పోషించి రాష్ట్రాన్ని సాధించారని వారు గుర్తు చేశారు. 2014 ఎన్నికల్లో స్వల్ప ఓటమి పాలైన అప్పటి సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో ప్రణాళిక సంఘ ఉపాధ్యా క్షుని పదవి చేపట్టి నియోజకవర్గంలోలక్షఎకరాలకు సాగునీళ్లుఅందించిన తరువాత 2018 ఎన్నికల్లో నామినేషన్ వేసిన నాయకుడు నిరంజన్‌రెడ్డి అని, నిరంతరం ప్రజా అభివృద్ధి దిశగా పని చేసిన నాయకుడిపై వ్యక్తిగత దూషణలు చేస్తే సహించేంది లేదని వారు ఘాటుగా హెచ్చరించారు. మాజి మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధికి మించి అభివృద్ధి చేసి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజల మన్నలను పొందాలని అభివృద్ధి విషయంలో తమ వంతు పాత్రను ప్రజల పక్షాన నిలబడి అందిస్తామని వారు హితువు పలికారు. ఈ సమావేశంలో జడ్పీటిసి రఘునాథ్ రెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మి నారాయణ, పుట్టపాకుల మహేష్, కంచెరవి, నాయకులు యుగంధర్ రెడ్డి, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

◆కొత్తకోట పోలీస్ స్టేషన్లో విద్యార్థి నాయకుల ఫిర్యాదు

**కొత్తకోట,డిసెంబర్ 18,ప్రభాతవార్త:** కొత్తకోట ఎంఇఒ కృష్ణయ్య,ఇది వరకు విధులు నిర్వర్తించిన ఎస్సై నాగేశ్వర్ రెడ్డి,జిటి నారాయణ పాఠశాల కోచింగ్ సెంటర్ మరియు హాస్టల్ యాజమాన్యం ఎల్జీ కాన్సెప్ట్ స్కూల్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి,గ్రాడ్యుయేట్ అసోసియేషన్ సెక్రటరీ భరత్, కాంగ్రెస్ సోషల్ మీడియాకే ఆర్డినేటర్ ప్రశాంత్,రాజేష్ లు సోమవారం కొత్తకోట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్టకోట మండలం లోని జిటి నారాయణ పాఠశాల మరియు కోచింగ్,హాస్టల్,కు విద్య శాఖ అనుమతి లేకున్నా నడుపుతూ విద్యార్థులను శారీరకంగా,మానసికంగా వేదిస్తూ చదివిన తరగతినే మళ్ళీ మళ్ళీ చదివిస్తూ ఎల్జీ కాన్సెప్ట్ స్కూల్ నుండి 2016,2017 విద్య సంవత్సరంలో 4,6,7 తరగతులు చదివినట్లు గా బోగస్ బోనఫైడ్స ఇచ్చారని విద్యాశాఖ అధికారులు ఎంక్వరీ చేసి నిర్ధారించి 3 జూలై 2021 న జిటి నారాయణ కోచింగ్ సెంటర్ ను సిజ్ చేశారని తెలిపారు. ఎంఇఒ, ఎస్సైకి లిఖితపూర్వకంగా జి.టి నారాయణ పాఠశాల మరియు కోచింగ్ సెంటర్,ఎల్జీ కాన్సెప్ట్ స్కూల్ పై పిర్యాదు చేశామని తెలిపారు.కానీ అధికారులు మాత్రం చర్యలు తీస్కోకుండా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.అదేవిధంగా జిటి నారాయణ పాఠశాలను చట్ట విరుద్దంగా నడుపుతున్నారని డీఈఓ కు పిర్యాదు చేయగా కొత్తకోట ఎంఇఒ ఎంక్వరీ చేసి ఎంక్వరీ రిపోర్ట్‌ను విద్యాశాఖ అధికారులకు ఇవ్వకుండా జిటి నారాయణ,ఎల్జీ కాన్సెప్ట్ స్కూల్స్ కెవత్తాసుపలుకుతూ 5 నెలలు రిపోర్ట్ దాచి పెట్టారని తెలిపారు.ఆ తర్వాత కలెక్టర్ కు ప్రజావాణి లో కొత్తకోట ఎంఇఒ పై క్రిమినల్ కేసు నమోదు చేయ్యాలని పిర్యాదు చేసామని తెలిపారు.కలెక్టర్ కొత్తకోట ఎమ్మార్వోను ఎంక్వరీకి వేశారని అమరుసటి రోజే ఎంఇఒ 5 నెలల నుండి దాచిన ఎంక్వరీ రిపోర్ట్ ను డీఈఓ ఆఫీస్‌లో ఇచ్చరని తెలిపారు.తర్వాత ఎమ్మార్వో ఎంక్వరీ చేసి డీఈఓ, ఎంఇఒ, మున్సిపల్ కమిషనర్,స్థానిక ఎస్సై నాగేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో సీజ్ చేసారని అయినా జిటి నారాయణ,ఎల్జీ కాన్సెప్ట్ స్కూల్ ఎదురుగా మరో రూమ్‌లో నడిపించడంతో మేము కలెక్టర్ కి పిర్యాదు చేయగా మళ్ళీ ఎమ్మార్వోని ఎంక్వరీకి వేశారు.ఇలా బోగస్ బోనఫైడ్స్,ఇల్లీగల్ గా నడుపుతున్న స్కూల్స్‌పై చర్య తీస్కోకుండా అక్రమాలకు పాల్పడ్డ ఎంఇఒ, ఎస్సై,జిటి నారాయణ మరియు ఎల్జీ కాన్సెప్ట్ స్కూల్స్ యాజమాన్యాల పై క్రిమినల్ కేసు లు నమోదు చేసి విద్యార్థులను,వారి భవిష్యత్తును కాపాడాలని లేనిపక్షంలో సిఎం రేవంత్ రెడ్డిని ప్రజావాణిలో కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## ఎక్సైజ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**దేవరకద్ర,డిసెంబరు18 ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎక్సైజ్ ఉన్నత అధికారులతో ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలు సమస్యలపై చర్చించారు.అలాగే ఎమ్మెల్యేను అంగన్‌వాడీ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డితో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్‌సాగర్‌లో తగ్గిన నీటిమట్టం

**దేవరకద్ర,డిసెంబరు18 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం తగ్గుతుంది. జీలేర్ పంప్‌హౌజ్ ద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు తరలించడం ఆపేశారు.దీంతో ప్రాజెక్టులో సోమవారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 31.6ఫీట్లకు తగ్గింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది.ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుతుంది.

## భగవద్గీత రాష్ట్రస్థాయి కంఠస్థ పోటీలలో తపోవన్ విద్యార్థిని ప్రతిభ

**దేవరకద్ర,డిసెంబరు18 ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ అధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత రాష్ట్రస్థాయి కంఠస్థ పోటీలలో దేవరకద్ర మండలం డోకూర్ తపోవన్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ చాటింది. హైద్రాబాద్‌లోని రామాంతపూర్ వద్ద గల అరోర పిజి కళాశాలలో నిర్వహించిన భగవద్గీత రాష్ట్రస్థాయి కంఠస్థ పోటీలలో తపోవన్ ఉన్నత పాంశాల విద్యార్థిని ఆధ్విక రాష్ట్రస్థాయిలో మాధ్యమిక విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచింది.ఆధ్విక జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది.ఇప్పుడు రాష్ట్రస్థాయి పోటీలలో ద్వితీయస్థాయిలో నిలిచి ంది.దీంతో పాఠశాల ప్రిన్స్‌పిల్ వర్కుటి నిరంజన్‌రెడ్డితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ఆద్వికను అభినందించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పాన్‌గల్,డిసెంబర్ 18,ప్రభాతవార్త:** గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విస్తరణ అధికారి కొండా శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని చంతకుంట మల్లాయపల్లి గ్రామాల్లో వైద్యసిబ్బంది నిర్వహిస్తున్న పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు చిన్నారుల్లో న్యుమోనియా లక్షణాలు జలుబు దగ్గు జ్వరం వంటి లక్షణాలు కలిగిన వారిని సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షల నిర్వహించుకుని జల్లి బారిన పడకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఎస్తేరమ్మ ఆశా కార్యకర్తలు బుచ్చమ్మ శ్యామల సునీత పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో వివిధ ఉప విద్యుత్ కేంద్రాల్లో మూడు గంటల విద్యుత్ అంతరాయం

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 18 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా పరిధిలోని వివిధ మండలాల్లో ఉదయం 7 గం.ల నుండి 10 గం.ల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడి నందకిశోర్ ఓ ప్రకటనలో తెలిపారు. 132 కెవి మరికల్ అప్పక్‌పల్లి 132 కెవి లైన్ మరమ్మతు కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.మరికల్, అప్పంపల్లి,ఎక్లాస్‌పూర్, వెంకటాపురం అప్పక్ పల్లి,కొండాపూర్,ధన్వాడ, కోటకొండ,కొల్లంపల్లి, చిన్నజట్రం, సింగారం, పేరపళ్ల,నిడుగుర్తి ఉపవిద్యుత్ కేంద్రాల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. కావున వ్యవసాయ రంగానికి చెందిన రైతులు,గృహ వినియోగదారులుపరిశ్రమల రంగానికి చెందిన యజమానుల ఈ అంతరాయానికి సహకరించాలని ఏడి నందకిశోర్ కోరారు.

## నేడు రైతులకు అవగాహన సదస్సు

**వీపనగండ్ల,డిసెంబర్ 18,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం వీపనగండ్ల,పాన్‌గల్ మరియు చిన్నంబావి మండలాలకు చెందిన రైతులకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు అవగాహనసదస్సు ఉంటుందని ఉద్యానసనశాఖ అధికారి తెలియజేశారు.వారుమాట్లాడుతూ ఈ సదస్సులో మామిడి తోటలు కలిగిన రైతులు మామిడి పూతదశలో వచ్చేతెగళ్లు వలన తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు యాజమాన్య పద్ధతి గురించి కెవికె మదనాపురం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఉంటుందని ఈ అవకాశాన్ని మూడు మండలాలలోని రైతులు వినియోగించుకోవాలని తెలియజేశారు.

## 21న జిల్లా స్థాయి వికలాంగుల క్రీడలు

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్18, ప్రభాతవార్త:** ఈ నెల 21 అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను పురస్కరించుకుని జిల్లా స్థాయి వికలాంగుల క్రీడలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ, మహిళాశిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రామ మహేశ్వర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ క్రీడల్లో ప్రధానంగా పరుగు పందెం, షాట్ పుట్, క్యారమ్స్, జూవలిన్ త్రో , చదరంగం, క్రీడలు, జూనియర్స్ విభాగం కింద 10 నుండి 16 సంవత్సరాలు, సీనియర్ గ్రూప్స్ కింద 17 నుండి 35 సంవత్సరాలు,పురుషులు, మహిళల గ్రూప్‌లు వేర్వేరుగా నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 21న ఉదయం 10 గంటలకు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

## మిరప సాగులో మెలకువలు పాటించాలి


మిరప పంటలను పరిశీలిస్తున్న ఏఈఓ నరేష్ కుమార్

**పెబ్బేరు,డిసెంబర్ 18,ప్రభాతవార్త :** పంట సాగులో మెలకువలు తెలుసకొని అధిక దిగుబడులు సాధించుకోవాలని వ్యవసాయ విస్తీర అధికారి నరేష్ కుమార్ తెలిపారు.సోమవారం పెబ్బేరు మండలంలోని పెంచికలపాడు క్లస్టర్ పరిధిలో జనంపల్లి,పెంచికలపాడు గ్రామంలో వానకాలంలో సాగుచేసిన మిరప పంటలను పరిశీలించారు.అందులో భాగంగా మిరప తోటలొ ప్రస్తుతం కాయ దశలో ఉన్నఈ సమయంలో బూడిద తెగులు,కొమ్మకాయ తెగులు ఆశించి మొక్కలను గమనించి లక్షణాలు ఆకుల పై భాగం ఆకుపచ్చ రంగు కోల్పోతుందని ఆకు క్రింద భాగంలో తెల్లటి బుడిద లాంటి మచ్చలు ఏర్పడదాయని సూచించారు.తెగులు ఉదృతి ఎక్కవగా ఉంటే బూడిద మచ్చలు పూత,కాయల పై కనబడుతాయన్నారు.చల్లని,పొడి వాతావరణం తెగులకు అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు.తెగులు నివారణ కోసం నీటిలో కరిగే గంధకం 3 గ్రా, డైనోకాప్ 1 మి.లీ, అజాక్సిస్ట్రోబిన్ 1.మి.లీ, మైక్లోబ్యుటానిల్ 0.4 గ్రా.లీటరు డైఫెన్ కొనజోల్ 100 ఎమ్.ఎల్/ఎకరా లేదా ట్రిఫ్లాక్సిస్ట్రోబిన్ 50 శాతం+టెబ్యుకొనజోల్ 25 శాతం డబ్ల్యూజి 160 గ్రాము/ఎకరా లేదా మెటిరాం 55 శాతం +పైరక్లోస్ట్రోబిన్ 5 శాతం 600 గ్రాములు/ఎకరా పై వాటిని మార్చి మార్చి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పెద్ద లక్ష్మన్న,వెంకటేష్,చిన్న లక్ష్మన్న,జగదీష్,ఎర్రన గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**వనపర్తి టౌన్,డిసెంబర్18,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణంలో 4వ వార్డు బాల్ నగర్ కాలనీకి చెందిన సారాయి బాలస్వామి గుండెపోటుతో మరణించడం కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.మరణించిన కుటుంబానికి వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ కౌన్సిలర్స్‌ని బి వెంకటేశ్వర్లు చీర్ల సత్యం సాగర్ విభూతి నారాయణ లక్ష్మీ రవి యాదవ్ ఎస్కే షఫీ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ వనపర్తి అసెంబ్లీ సోషల్‌మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ రఘు యాదవ్ ఏర్పుల నరేందర్ ఎండి అస్లాం లతీఫ్ శ్రీకాంత్ ఆదిత్య వినయ్ దిలీఫ్ తిరుపతయ్య శంకరయ్య నరేష్ కార్తీక్ అందరు కలిసి సారాయి బాలస్వామి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరపున ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## ఘనంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ


అయ్యప్ప పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు

**కొత్తకోట,డిసెంబర్ 18,ప్రభాతవార్త:** కొత్తకోట మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య షి పురస్కరించుకుని ఏర్పాటుచేసిన మహా పడిపూజా కార్యక్రమం అంగరంగా వైభవంగా మహా ఆర్భాటంలో కొనసాగుతు శ్రీశ్రీశ్రీ గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఈ యొక్క మహా పడిపూజ కార్యక్రమం ఉదయం 4 గంటలకు గణపతి హోమంతో ప్రారంభించారు.స్థానిక అంబా భవాని ఆలయంలో అయ్యప్ప స్వామివారికి అభిషేకించే కలశాలను,సుబ్రమణ్య స్వామికి అర్పించే కావడులను పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడి నుండి మేళ తాళాలు భాజా భజంత్రీలు కోలాటాలు బతుకమ్మలతో శోభాయాత్రగా శ్రీ భూతనాథ అయ్యప్ప అన్నదాన క్షేత్రానికి చేరుకొని అక్కడి గణపతి,సుబ్రమణ్య స్వామి, అయ్యప్ప స్వాములు వార్లకు పంచామృతాలతో స్వామి వారికి అస్తాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు ధూపం నాగరాజు గురు స్వామి సేవాసమితి సభ్యులు స్థానికి ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక శోభ సమకూర్చారు.సాయంత్రం 6:30 గంటలకు మహాపడి పూజా కార్యక్రమం ఉంటుందని శ్రీ గోపాలకృష గురు స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పొగాకు అనీల్ కుమార్,విశ్వనాథం గంగాధర్,లింగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దంతవైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**వనపర్తి టౌన్,డిసెంబర్ 18,ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన డెంటల్ హాస్పిటల్‌ను సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించేశారు. పట్టణానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ వెంకటయ్య భాగ్యమ్మల కుమారై డాక్టర్. జి.లావణ్య నూతనంగా ఏర్పాటు చేసుకున్న డెంటల్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.ఒక ఆర్టిసి ఉద్యోగి కూతురు పట్టుదలతో చదివి పదిమందికి ఉపయోగపడే డెంటల్ హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కౌన్సిలర్లు బ్రహ్మం చారి,వెంకటేష్, చీర్ల సత్యం సాగర్,లక్ష్మీరవి యాదవ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి ఆర్టిసి డిపో మేనేజర్ వేణుగోపాల్.రిక్కిజిల్లా కోఆర్డినేటర్ పిఆర్ సోమశేఖర్ పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీల హక్కులను కాపాడాలి

### ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బార్


సమావేశంలో మాట్లాడుతున్న ఎం.డి.జబ్బార్

**వనపర్తి టౌన్,డిసెంబర్18,ప్రభాతవార్త:** మైనారిటీల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలని ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.జబ్బార్ అన్నారు.సోమవారం మైనార్టీల హక్కుల దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఆవాస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.డి.జబ్బార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీలకు మేడిపండు సంక్షేమాన్ని అందిస్తున్నారని అన్నారు.ప్రపంచంలో ఎక్కడ ఏ ఉగ్రవాద ఘటనలు జరిగిన,హింసాత్మక సంఘటనలు జరిగిన,వారిలో ముస్లిం పేర్లు కనిపించిన అందరి గుచ్చుకునే ప్రశ్నల ముళ్ళు ముస్లింలను ఆత్మన్యూన్యతాభావంలోకి,అపరాధ భావంలోకి నెట్టెస్తున్నాయని అన్నారు. సంఖ్యా రిత్యా భారత దేశంలో ముస్లింలు రెండో స్థానంలో ఉన్నప్పటికీ వారి తర్వాత స్థానంలో ఉన్న వారికి ఉన్నంత స్వేచ్ఛ కూడా ముస్లింలకు లేదనే అభిప్రాయం బలంగానే వినిపిస్తోందని పేర్కొన్నారు.అడుగడుగునా వారి దేశభక్తి శంకించబడుతుందని,ఎప్పటికప్పుడు తమ దేశభక్తిని రుజువు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని,తాము ముందుగా భారతీయతను నింపుకున్న వారమని అయినా అనుమానపు చూపులు,రుజువులు నిత్య కృత్యంగా మారిందని,అణిచివేయబడుతున్న గొంతుల ఆక్రందన అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలు మరింత తీవ్రంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మీరు స్వేచ్ఛ నుండి శాంతిని వేరు చేయలేరని,ఎందుకంటే ఎవరికి స్వేచ్ఛ లేకపోతే ఎవరూ శాంతి లో ఉండలేరని మాల్కం ఎక్స్ అన్నారని గుర్తు చేశారు.భారతదేశ జనాభాలో 15 శాతం ఉన్న ముస్లింలె ఉద్యోగాలలో నామమాత్రంగా ఉన్నారని,మనుగడ కోసం పోరాడే స్థితికి వారు నెట్టబడుతున్నారని అన్నారు.దేశంలో ప్రస్తుతం ఉన్న మత,జాతి, లైంగిక జాతి లేదా భాషాపరమైన మైనార్టీల హక్కులను కాపాడేందుకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 18న మైనార్టీల హక్కుల దినోత్సవం జరుపుకుంటారు అని గుర్తు చేశారు.ఈ రోజు మైనారిటీ సంఘాలు, మూలాలు ఎదుర్కొంటున్న సవాళ్లు,సమస్యలపై దృష్టి పెడుతున్నాయని, మైనార్టీలలోని వివిధ రకాల వర్గాల పట్ల అన్ని రకాల వివక్షలను తొలగించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్న రోజు ఇది అని,ఎటువంటి వివక్ష లేకుండా మైనార్టీ సమూహాల హక్కుల గురించి వారికి అవగాహన కల్పించడం నేటి లక్ష్యం అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆవాస్ కమిటీ జిల్లాఅధ్యక్షుడుఎం.డి.మునురుద్దీన్,జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి.గయాసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దిగట్ల పాఠశాలను మోడల్ పాఠశాలగా మార్చుకుందాం!

●వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** పెద్దమందడి మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలను మోడల్ పాఠశాలగా మార్చుకుందామని అందుకు గ్రామస్థులు , ఉపాధ్యాయులు అందరు పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పాఠశాలను సందర్శించారు. ముందుగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎంపీపీగా ఉన్నప్పుడే పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టులతో పాటు ఉపాధ్యాయులు కోరినందుకు గాను విద్యార్థులందరికి షూ సైతం ఇప్పించడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించాలని ఉన్నత విద్యను భోధించి వారిని అన్ని రంగాల్లో రాణించేలా చూడాలని ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి


గ్రామ పంచాయతీ కార్మికులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

**గ్రామ పంచాయతీ కార్మికులకు సన్మానం:** పెద్దమదండి మండలం మద్దిగట్ల గ్రామంలోని గ్రామపంచాయతి కార్మికులను సోమవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శాలువాతో ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతి కార్మికులు నిబద్ధతో పని చేయడం వల్లనే నేడు గ్రామాలన్ని పరిశుభ్రంగా ఉన్నాయని గ్రామ పంచాయతి కార్మికులను ప్రతి ఒక్కరు గౌరవించుకో వాలన్నారు. ఈ కార్యమ్రంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 20న ఆటోల బంద్‌కు పిలుపు

-ఆటోడ్రైవర్ల పొట్టకొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం : ఆటోయూనియన్ అధ్యక్షుడు కుర్వరాము



**దేవరకద్ర, డిసెంబరు18 ప్రభాతవార్త:** బస్సులలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆటోడ్రైవర్ల పొట్టకొట్టిందని దేవరకద్ర మండల శ్రీ వీరగురు ఆటోయూనియన్ అధ్యక్షుడు కుర్వరాము ఆరోపించారు.దేవరకద్రలో సోమవారం జరిగిన ఆటోయూనియన్ అధ్వర్యంలో ఆటోడ్రైవర్ల సమావేవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్నిఉద్దేశించి ఆటోయూనియన్ అధ్యక్షుడు కుర్వరాము మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచితబస్సు సౌకర్యం కల్పించడం వల్ల దేవరకద్ర మండలంలోని దాదాపు200 ఆటో డ్రైవర్స్ లకు,ఓనర్స్ లకు నష్టం వాటిల్లిందన్నారు.దీంతో వారి బతుకులు అగమ్మగోచరంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.అంతేగా కుండా వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందన్నారు. దీంతో ఆర్టీసీ బస్సులలో మహిళలకుఉచిత ప్రయాణసౌకర్యాన్ని కల్పించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.కావున ఆటో డ్రైవర్లకు ముఖ్య మంత్రి నెలకు రూ.15వేల ఆర్థిక సహకారం అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు,డ్రైవర్లు పాల్గొన్నారు.

**20న ఆటోలు బంద్:** బస్సులలో మహిళలకు ఉచితబస్సు సౌకర్యం కల్పించినందుకునిరసనగా20న దేవరకద్రలో ఆటోల బంద్ పాటించాలనినిర్ణయించినట్లు దేవరకద్ర శ్రీవీరగురు ఆటోయూనియన్ అధ్యక్షుడు కుర్వరాము తెలిపారు.ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు కుర్వకెంగూరిశ్రీకాంత్‌యాదవ్‌అధ్వర్యంలో ఆటోడ్రైవర్లుఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతామన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండలంలోని ఆటోడ్రైవర్లు,ఓనర్స్ లుఅధికసంఖ్యలో పాల్గొనాలని కుర్వరాము కోరారు.

## రేపు మానసిక వైద్య శిబిరం

**పాన్‌గల్,డిసెంబర్ 18,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం మానసిక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల ప్రాథమిక వైద్యాధికారి చిరంజీవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మనసిక వైద్య నిపుణులు డాక్టర్ అంబుజా ఆధ్వర్యంలో మానసిక వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. మండలంలోని మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులు వైద్య శిబిరాన్ని సభ్యులను చేసుకుని చికిత్సలు చేయించుకోవాలని కోరారు.

## డీ8లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**పానగల్,డిసెంబర్ 18,ప్రభాతవార్త:** కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలని ఎంపీటీసీల పూర్వ అధ్యక్షులు సుబ్బయ్య యాదవ్ ఒక ప్రకటన లోకోరారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.దాదాపు 135 మంది రైలుకు చెందిన 35 ఎకరాలు భూమి కోల్పోగా ప్రభుత్వం నుండి మూడు కోట్ల 90 లక్షల రూపాయలు రావాల్సి ఉందని తెలిపారు.గత సంవత్సరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కృషి తో అవార్డులు పొంది టోకెన్లు రావడం జరిగిందన్నారు.ఇప్పటికైనా మంత్రి జూపల్లి భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలని అన్నారు.2017 లో కాలువలు తవ్వితే నేటికీ రైతులకు నష్టపరిహారం అందలేదన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు.

## పజావాణిలో ఫిర్యాదు


ప్రజావాణిలో పిర్యాదు చేస్తున్న కౌన్సిలర్ భరత్ భూషన్

**కొత్తకోట,డిసెంబర్18,ప్రభాతవార్త:** కొత్తకోటలోని సర్వే నంబర్ 362 గల 1:17 (ఎకరా పది హేడు గుంటల) గుంటల భూమిని కొత్తకోటకు చెందిన ప్రముఖ బిఆర్ఎస్ నాయకుడు ఆక్రమించుకొని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుకోవడం పై మున్సిపల్ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషన్ ప్రజావాణి లో పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వివరిస్తూ ఇదే స్థలంలో దాదాపు 20 సంవత్సరాలు ప్రభుత్వ ప్రాథమిక చికిత్స కేంద్రం ఉండేదని.దాన్ని పూర్తిగా కూల్చివేసి,ఆ స్థలాన్ని ఆక్రమించుకున్న తీరును జిల్లా అదనపు కలెక్టర్ కి వివరించారు.జిల్లా అదనపుగా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ స్థానిక కొత్తకోట తహసిల్దార్ కి ఫోన్ ద్వారా విషయా న్ని తెలిపి,వెంటనే అక్కడ ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు కౌన్సిలర్ భరత్ భూషన్ తెలిపారు.కొత్తకోట చౌరస్తాకు అతి సమీపంలో గల ఈ ప్రభుత్వ భూమి ఎంతో విలువైందని రాజకీయ పలుకుబడితో ఆ యొక్క భూమిని కొన్ని సంవత్సరాలుగా ఈనాయకుడు అనుభవిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్తకోట పట్టణంలో యువకులకు క్రీడా ప్రాంగణం లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఇట్టి స్థలాన్ని సేకరించి క్రీడా ప్రాంగణంకు అప్పగించాలని అదనపు కలెక్టర్ ను కోరారు.

## పది ఫలితాల్లో ప్రతిభ కనబర్చాలి : జడ్పీటిసి

**చిన్నంబావి, డిసెంబరు18 ప్రభాతవార్త:** పదవ తరగతిలో మార్చిలో జరిగే పరీక్షా కస్తూర్బా పాఠశాలకు జిల్లాలో ఉత్తమ పాఠశాలగా పేరు తీసు కురావాలని చిన్నంబావి జడ్పీటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ అన్నారు. సోమ వారం చిన్నంబావి మండల కేంద్రంలో కస్తూరాభ బాలికల పాఠాలను సందర్శించిన ఆమె చిన్నంబావి మండల కేంద్రంలో ఉన్న బాలికల కస్తూర్బా పాఠశాలను సందర్శించి పాఠశాలలో నెలకొన్న పలు సమస్యల గురించి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో భోజన వసతులను పరిశీ లించి విద్యార్థినిల వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తదనంతరం క్లాసుల లో డిజిటల్ క్లాసెస్‌ను వీక్షిస్తూ విద్యార్థినిలు చక్కటి వాతావరణంలో డిజి టల్ క్లాసెస్‌ను పరిశీలిస్తూ ఉపాధ్యాయులు బోధించే అంశాలను చక్కగా విని జిల్లాలో మంచి పేరు తేవాలని 100కు పైగా 100 శాతం ఉత్తీర్ణులై మొదటి ప్రాధాన్యతగా చిన్నంబావి కస్తూర్బా పాఠశాలకు మండలానికి తీసుకు రావా లని ఆమె విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. గత సంవత్సరం పాఠశాలకు మొదటి ప్రాధాన్యత కోల్పోయామని ఈ సంవత్సరం మొదటి గ్రేడ్‌లోనే ఎక్కువ పర్సంటేజీలో ఉత్తీర్ణత కొరకు నేటినుండి విద్యార్థులు కృషి చేయాల ని అన్నారు. మండలానికి పాఠశాలకు మంచిపేరు తెచ్చి మనకు చదివిస్తున్న కన్న తల్లిదండ్రులకు మరి మనకు బోధిస్తున్న ఉపాధ్యాయులకు మంచిపేరు నిలబెట్టాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, కేసిరెడ్డి చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రహణమొర్రి బాధితులకు ఉచితంగా ఆపరేషన్లు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 18 ప్రభాతవార్త:** గ్రహణం మొర్రి బాధితులకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించినట్లు సమగ్రశిక్ష సిఎమ్ఓ బాలుయాదవ్ బైకానీ తెలిపరు. మహబూబ్‌నగర్ పట్టణంలోని భవిత సెంటర్‌లో బసవతారకం స్మైల్‌ట్రైన్ సెంటర్ బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ ఆసుపత్రి సమగ్ర శిక్ష డా. ముకుందరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత గ్రహణమొర్రి (పెదవి చిలుక మరియు అంగిలి చిలుక) స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసమగ్ర శిక్షసిఎమ్ఓ బాలుయాదవ్ మాట్లా డుతూ దురదృష్టవశాత్తు గ్రహణం మొర్రి బాధితులుగా పెదవి చీలిక అంగిలి చీలిక లోపాలతో జన్మించిన శిశువులకు విద్యార్థులకు 6 నెలల వయ స్సు నుండి50 సంవత్సరాలవరకు ఉచితంగా గ్రహణమొర్రి ఆపరేషన్ చేసుకో వాలని తెలిపారు. వైద్యులచే పరీక్షించబడిన తర్వాత ఆపరేషన్ అవసరం అయిన విద్యార్థులకు వైద్యులు నిర్దేశించిన తేదీల ప్రకారం బసవ తారకం ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు. కార్య క్రమ ంలోబసవతారకం ఆసుపత్రి డా.జోషి, స్పీచ్ థెరపిస్టు రవితేజ పాల్గొన్నారు.

## సిఎంను కలిసిన పలువురు మంత్రులు,ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు18 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని ఎక్సై జ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుని, రోడ్డు రవాణా, బిసి వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్‌రెడ్డితో కలిసి వారికి నారాయణపేట జిల్లా సమస్యలపై వినతి పత్రాన్ని అందిం చారు.వెనుకబడిన జిల్లాపై ప్రత్యేక శ్రద్ధవహించాలని అన్ని రకాలుగా జిల్లాను అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని దానికి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని పర్ణికరెడ్డి వారి మామతో కలిసి ముఖ్యమంత్రికి పలువురు మంత్రులకు వినతి పత్రం ఇచ్చారు.

## కోయిల్‌కొండ దర్గాలో ప్రత్యేక ఫాతేహాలు

**కోయిల్‌కొండ, డిసెంబరు 18 ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి రావడం, మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీని వాస్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంపై మండల కేంద్రంలోని షా అబ్దుల్ రెహమాన్ దర్గాలో కాంగ్రెస్ నాయకులు మక్సూద్ హుస్సేన్, మొయిన్‌అలీ ఆధ్వర్యంలో సోమవారం కందూరులు చేసిపూలు, చాదర్లు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విందు ఏర్పాటు చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మతపెద్దలు దువా చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఎస్పీ వెంకటేష్, ఖాజిగౌస్ మొహియుద్దిన్, మదీనా మజీద్ కమటి అధ్యక్షుడు అవద్ బిన్ బాహియాల్, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు అమరేందర్, రాజు, సిరాజ్‌ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, సయ్యద్ తచుయొద్దిన్ పాల్గొన్నారు.

## బైరెడ్డి సిద్దార్థరెడ్డిని కలిసిన శక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు

**ఉట్కూర్, డిసెంబరు 18 ప్రభాతవార్త:** ఉట్కూర్ మండల కేంద్రానికి చెందిన శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు చింతనపల్లి శివప్ర సాద్‌రెడ్డి ప్రస్తుత ఆంధ్ర రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాప్) ఛైర్మన్‌ను హైదరా బాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా శక్తి ఫౌండేషన్ చేసిన సేవలను వివరిం చారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను ఎల్లప్పుడూ మీరు చేసే సేవలకు మావంతు మద్దతు ఉంటుందని తెలియజేశారు.

## పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడంలో వేగంగా చర్యలు తీసుకోవాలి

**గద్వాల ప్రతినిధి డిసెంబర్18, ప్రభాతవార్త:** శాంతి భద్రతలకు సంబంధి ంచిన సమస్యల పరిష్కారానికై పోలీసు శాఖ పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ రితిరాజ్ అన్నారు. ప్రజావాణి ని పురస్కరించుకుని సోమవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. బాధితులతో నేరుగా మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడంలో వేగంగా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. మహిళలు ఇతరుల చేత ఎలాంటి వేధింపులకు గురైనవెంటనే పోలీసు వారిని సంప్రదించాలని కోరారు. వచ్చిన 12 ఫిర్యా దుల వివరాలు భూ వివాదాలకు సంబంధించి 2 ఫిర్యాదులు గొడవలకు సంబంధించి 2 ఫిర్యాదులు, చీటింగ్‌కు సంబంధించి 2 ఫిర్యాదులు, భర్త వేదింపులకు సంబంధించి 1 ఫిర్యాదు దొంగతనం కు సంబంధించి 1 ఇతర అంశాలకు సంబంధించి 4 ఫిర్యాదులు

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**ప్రజావాణికి 49 ఫిర్యాదులు : అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఐడిఓసి ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) తిరుపతి రావుతో కలిసి ఆయన ప్రజల నుండి 49 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదు లను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదే శించారు. సమస్యలు పరిష్కరించడంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. అంతకుముందు జిల్లాకు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్‌గా నియమితులైన శనివారం భాధ్యతలు స్వీకరించిన సంద ర్భంగా సోమవారం ఉదయం జిల్లా అధికారుల సంఘం తరుపున అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌కు పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ ప్రజావాణికి 10 ఫిర్యాదులు

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పని చేస్తుందని భాదితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలను తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ రక్షితా కె మూర్తి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో 10 ఫిర్యాదులు వచ్చాయని వచ్చిన ప్రతి ఫిర్యాదుదారుడితో నేరుగా ఎస్పీ మాట్లాడి వచ్చిన ఫిర్యాదులను ఆయా మండలాల పోలీస్ స్టేషన్ ఎస్ఐలకు పంపించి తక్షణమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఎస్పీ సూచించారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతల పరిస్థితులకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.



# పల్లె పోరుకు సై

- జనవరి 31తో ముగియనున్న సర్పంచ్ పదవికాలం
- స్థానిక సమరానికి సిద్ధమవుతున్న రాజకీయ పార్టీలు
- పోటీకి ఉత్సాహం చూపుతున్న యువత
- ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఆశావాహులు



ఉండవల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం

**ఉండవెల్లి, డిసెంబరు 18 ప్రభాతవార్త:** పంచాయతీ పాలకవర్గం పదవికాలం జనవరి 31తో ముగియనున్న నేపథ్యంలో పల్లె పోరుకు ఎన్నకల సంఘం సిద్ధమవుతుంది. వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరి నెలలో స్థానిక ఎన్నికలు ఉంటాయన్న వార్తలు వినిపి స్తుండడంతో సర్పంచ్ పోటీకి ఔత్సాహికులు ఉత్సాహం చూపుతు న్నారు. ముఖ్యంగా ఈసారి యువత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేం దుకు మొగ్గు చూపుతున్నారు. ఎలాగైనా పంచాయతీలో నెగ్గాలనే పట్టుదలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే యత్నంలో ఉన్నారు.

**పోటీతీవ్రం :** గ్రామాలలో సర్పంచ్ పదవికి తీవ్ర పోటీ ఉన్నట్లు సమాచారం. అందుకు ఆశావహులు ఇప్పటినుండే అటు ఓటర్లు, మండల స్థాయి నాయకులతో టచ్‌లో ఉంటున్నారు. తానే బరిలో ఉన్నానంటూ కొందరు ప్రచారం మొదలు పెట్టినట్లు తెలుస్తుంది.

**రిజర్వేషన్‌పై ఆందోళన :** జనరల్ స్థానాలపై పోటీ అధికంగా ఉంటుంది. బిఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టంలో రిజర్వే షన్లను పదేళ్ల వరకు ఉండేలా గత పంచాయతీ ఎన్నికల్లో చట్టం చేసింది. దీంతో ఈసారి కూడా అవే రిజర్వేషన్లు ఉండనున్నాయి. ఒకవేళ ప్రస్తుత ప్రభుత్వం రిజర్వేషన్ల మార్పు చేసేందుకు సిద్ధమైతే, అవి తారుమారు అయ్యే అవకాశం ఉంది. రెండేళ్లుగా సర్పంచ్ పదవి కోసం లక్షల్లో ఖర్చు పెట్టామని రిజర్వేషన్లు మారితే తమ పరిస్థితి ఏంటని ఆందోళన కొందరిలో మొదలైంది. రిజర్వేషన్లు అనుకూలిస్తే విజయం సాధించేందుకు ఎంతైనా వెచ్చించడానికి వెనకాడమని పలువురు అన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే బరిలో నిలిచేవారు యువజన సంఘాలు, కుల సంఘాల నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు.

# ఎట్టా ఓడానో అంతు చిక్కడం లేదు!

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో 100శాతం సీట్లు బీఆర్ఎస్‌కే రావాలి**

**- కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**



కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**భూత్పూర్, డిసెంబర్18, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఎట్టా ఓడానో నేటికి అంతుచిక్కడం లేదని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు.సోమవారంతన స్వగ్రామం అన్నా సాగర్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డుతూ దేవరకద్ర నియోజక వర్గంలో రాష్ట్రంలో ఎక్కడాలేని పథ కాలు అమలు చేశానని,పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభింపజేశామని,చెక్‌డ్యాంలు విరివిగా చేపట్టి రైతన్నలకు ఆసరాగా నిలిచామని అన్నారు. ఇంత చేసినప్పటికి తనను నియోజకవర్గ ప్రజలు ఎందుకు ఓడించారో అంతుచిక్కడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కన్నీటి పర్యంతమైన కార్యకర్తల్ని మాజీ ఎమ్మెల్యే ఆల ఓదారుస్తూ..కార్యకర్తలు అధైర్యపడకుండా రాబోయే ఎన్నిక ల్లో సమిష్టిగా పనిచేసి వంద శాతం సీట్ల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఓడిపోయినప్పటికి తాను ప్రజల మధ్యే ఉండి వారి శ్రేయ స్సుకు పాటుపడతానని అన్నారు. ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటు లోఉంటూ ఎప్పుడు ఏ ఆపదొచ్చినా ఆదుకుంటానని ఆల హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,సింగిల్ విండ్ ఛైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి,జిల్లా మత్స్య సహకార సంఘంఅధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ,రైతు బంధు మా జీ అధ్యక్షుడు మొల్గర నర్సింహులు గౌడ్,ముడా డైరెక్టర్లు సత్తూర్ చంద్ర శేఖర్‌గౌడ్,మూస సాయిలుతో నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,తూముశ్రీనివాస్‌రెడ్డి,సత్తూర్ సురేష్‌గౌడ్,గడ్డం రాములు ,గడ్డం ప్రేమ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం యాదయ్య పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు

# మల్దకల్ శ్రీతిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**మల్దకల్ డిసెంబర్18, ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యక్ష దైవం, మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మార్గశిర మాసం ధనుర్మాసంలో పంచమి నుండి 15 రోజుల పాటు ఉత్సవాలు జరుగు తాయి.ఆదివారం ఉదయం మంగళ వాయిద్యాలతో పంచామృతాభిషేకం, పల్లకిసేవ నిర్వహించి కుమ్మరి వీధికి వెళ్లి కుండలను తీసుకువచ్చి స్వామి వారి ఆనవాయితీ ప్రకారం ఉత్సవాలు ప్రారంభించారు. 18న స్వామి వారు పంచామృతాభిషేకం, పల్లకిసేవ, 19న శ్రీ సువిదెంద్ర తీర్థ స్వాము లకు పూర్ణకుంభస్వాగతం పలికి స్వామివారి పల్లకి సేవ నిర్వహిస్తారు. 20న స్వాముల వారి ఆధ్వర్యంలో అభిషేకాలు, రుద్రాభిషేకం నిర్వహి స్తారు. వైకుంఠ సప్తమ ద్వారాలలో భాగంగా ప్రథమద్వారం, చతుర్థ ద్వారం స్వామి చేతుల మీదుగా ప్రారంభిస్తారు. అనంతరం బిజ్వారం సత్యారెడ్డి మాణిక్యమ్మ చే నిర్మించబడిన అన్నదాన సత్రాన్ని ప్రారంభి స్తారు.21న పంచామృతాభిషేకం పల్లకి సేవ, 22న పంచామృతాభిషేకం, ధ్వజారోహణం, సూర్యప్రభ వాహనంపై స్వామి వారి ఊరేగింపు నిర్వహి స్తారు. సంతానము లేని వారికి ఆ రోజున స్వామి వారి ప్రసాదము తీసు కుంటే సంతానము కలుగుతుందని ప్రగాఢ నమ్మకం 23న ముక్కోటి ఏకా దశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం, బలిహరణం, చంద్రప్రభ వాహనంరాత్రి హనుమత్ వాహనం బోడి ప్రభ ఊరేగింపు జరుగుతుంది. 24న ఉదయం హనుమద్ వ్రతం అనంతరం గజవాహనం చే నిశ్చితార్థం, రాత్రి 11గంటలకు స్వామివారి కళ్యాణోత్సవం ముఖ్య అతిథులు గద్వాల ఎమ్మెల్యే బండ్ల జ్యోతి కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొంటారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనంపై బ్రహ్మోత్సవం నిర్వహిస్తారు. 25న స్వామి వారి పుష్కరిణిలో హంస వాహనంపై తెప్పోత్సవం అనంతరం శేష వాహనంపై ఊరేగింపు జరుగుతుందని ఈ కార్యక్రమానికి జడ్పీఛైర్మన్ సరిత పాల్గొంటారని తెలిపారు. 26న రాత్రి 11 గంటలకు స్వామి వారి రథయాగము, మహారథోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతాయని తెలిపారు. 27న పంచామృతం, అశ్వవాహనం చే పారువేట కార్యక్రమం, 28న పల్లకిసేవ, కల్పవృక్ష వాహనం, పుష్పయాగం, ధ్వజ అవరోహణంతో ఉత్సవాలు పరిసమాప్తి జరుగుతాయని తెలిపారు. ఈ ఉత్సవాలు ఆగమ పండితులు బ్రహ్మ తేజస్సుడైన కీర్తిశేషులు వెంకట వరదాచార్యుల వంశస్తుల వారిచే నిర్వహించబడతాయని దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు, కార్యనిర్వహణాధికారి సత్యచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదిశీలా క్షేత్ర అభివృద్ధికి సహకరించిన పలువురు దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పురుగులన్నంపై ఆగ్రహించిన ఎమ్మెల్యే



మాట్లాడుతున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 18,ప్రభాతవార్త:** గోపాల్పేట మండలం బండపల్లి పాఠశాలలో మధ్యాహ్నం భోజనంలో పురుగుల అన్నం వడ్డించారన్న విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సంబంధిత మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ పై ఆగ్రహ వ్యక్తం చేశారు.సోమవారం గోపాల్పేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సామవేశానికి ఆయన హాజరై మాట్లాడారు.విద్యార్థులకు వడ్డించిన పురుగులన్నం పై మండల విద్యాధికారి పొంతననేని సమాధానం చెప్పడంతో ఎమ్మెల్యే ఆయన పై ఆగ్ర హం వ్యక్తం చేశారు.పురుగుల అన్నం వడ్డించడానికి కారణమైన వ్యక్తుల పై దృష్టి సారించి వెంటనే పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయాల్సిందిగా అధికా రులను ఆదేశించారు.చిన్నారి బాలబాలికలు నభ్యసించే అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గోపాల్పేట మండలంలో అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనం లేని వాటిని గుర్తించి అగ్రిమెంట్లను తయారు చేసే ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు.తన గెలుపునకు కారణమైన గోపాల్పేట మండలంలోని ప్రతి ఒక్కరిని వార్డు మెంబర్ నుండి జెడ్పిటిసి వరకు అందర్నీ తన గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని ఆయన పేర్కొన్నారు.ప్రజల ఓట్లతో ప్రజలు పొందిన మనము ప్రజాసేవకుల్లా పనిచే ద్దామని అందరూ కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గానికి మంచి పేరు తీసు కురావాలని ఆయన అధికారులను కోరారు.గత ప్రభుత్వంలో అధికారులు ప్రజా ప్రతినిధులు అందరూ ఇబ్బందులకు గురయ్యారని ఇక నుంచి ఈ పరిస్థితి ఉండదని ఆయన పేర్కొన్నారు.వనపర్తిలోనే ప్రభుత్వ క్యాంపు కార్యాలయం పేరును మార్చి ప్రజా భవన్ గా ఎప్పుడు ఎవరికీ ఎలాంటి సమస్యలు ఉన్న మనం కూర్చొని చర్చించుకోవచ్చునని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్య జెడ్పిటిసి భార్గవి ఎంపీడీవో హుస్సేన్ రఘు,వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ మండల ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు అయోధ్య అక్షింతలు చేరాలి



**ఉట్కూర్, డిసెంబరు18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అయోధ్య నుండి తీసుకువచ్చిన అక్షింతలను ప్రతి గడపకు వచ్చేనెల 21వ తేదీ వరకు చేరవేయాలనిఅయోధ్య నుండి అక్షింతలను పంపడం జరిగింది. స్థానిక శ్రీరాంనగర్ ఆంజనేయస్వామి దేవాలయం నుండి గురుస్వాములు భగవంతు, రఘువీర్, రాముగౌడ్, భానుచందర్ ఆధ్వర్యంలో అక్షింతలను ఊరేగింపుగా వివేకానంద చౌరస్తాలో గల శివాలయం దగ్గరకు ప్రత్యేక పూజలు భజన ద్వారా అక్కడికి చేరవేయడం జరిగింది. కార్యక్రమంలో భజరంగ్‌దళ్, విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పరిషత్ ఛైర్మన్



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్18, ప్రభాతవార్త:** పెద్దమందడి మండ ల పరిధిలోని మనిగిల్ల , మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల లను సోమవారం జిల్లా పరిషత్ ఛైర్మన్ లోకనాథ్ రెడ్డి వేర్వేరుగా అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ చదవు జీవితాలను, ఆర్థిక పరిస్థితి, మాట తీరు, నడవడిక వేషధారణను మార్చేస్తుందని, రాబోయే భవిష్య త్తు అంత యువత వైపే ఉందని ఆయన విద్యార్థులకు సూచిం చారు. ఉపాధ్యాయులందరు అంకితాభావంతో పని చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. మనిగిల్ల ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం ఎస్ఎంసి ఛైర్మన్ ద్వారాఅంచనా విలువలు పంపితే నిధులు త్వరగా మం జూరు చేస్తామని, పెద్దమందడి ప్రభుత్వ పాఠశాలలో సంప్ మోటార్ రిపేర్, త్రాగునీటి నల్ల పైపుల మరమ్మత్తులకై సంబం ధిత ఎస్ఎంసీ ఛైర్మన్, పంచాయతీ కార్యదర్శులు త్వరగా పూర్తి చేయాలని జడ్పీ ఛైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఆర్అండ్‌బి అధికారులతో ఎమ్మెల్యే రివ్యూ సమావేశం

**వనపర్తి టౌన్, డిసెంబర్18, ప్రభాతవార్త:** వనపర్తి నియోజక వర్గంలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా కొనసాగుతున్న అభివృద్ధి పనులపై వనపర్తి ప్రజాభవన్లో సమీక్ష సమావేశం నిర్వ హించా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా మంజూ లైన పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకు న్నారు.అనంతరం పనుల ప్రగతిని వేగవంతం చేసి రోడ్లు మరి యు పనుల ప్రగతిని వేగవంతం చేసి రోడ్లు భవనాలను నాణ్యతగా నిర్మించాలని క్వాలిటీ విషయంలో ఎక్కడ కూడా రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ఏమైనా సమ స్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వనపర్తి నుండి పెద్దమందడి బిటి రోడ్డుపై అధికారులకు సూచనలు చేశారు త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని మండలాల ఆర్ అండ్ బిఏఈలతో సమావేశమై అభివృద్ధి పై కార్యాచరణ రూపొందిం చాలని పెండింగ్లో ఉన్న వేగవంతం చేయాలని సూచించారు. సోమవారం పెద్ద మండడి గోపాల్పెట మండలాల్లో జరిగిన సర్వ సభ సమావేశంలో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు ఎమ్మె ల్యే దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ రివ్యూ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ దేషా నాయక్ డి ఈ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చిన్నచింతకుంట, డిసెంబరు 18 ప్రభాతవార్త :** విద్యుత్ సబ్ స్టేషన్‌లలో అత్యవసర మరమ్మతులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాలో అంత రాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ ఏఈ సురేష్‌బాబు సోమవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని 220 కెవి విద్యుత్ ఉపకేంద్రం, మరికల్ లోని 132 కెవి ఉప కేంద్రంలో అత్యవసర మరమ్మతులు చేపడుతున్నం దుకు గాను నేడు వడ్డెమాన్ సబ్ స్టేషన్ పరిధిలోని వడ్డెమాన్, దమగ్న పూర్, నెల్లికొండి, సీతారాంపేట, పర్దీపూర్,లాల్‌కోట, బండర్‌పల్లి, గ్రామాలలో ఉదయం7 గం.ల నుండి 10 గం.ల వరకు విద్యుత్ అంతరా యం కలుగుతుంది. ఆయా గ్రామాల్లోని వినియోగదారులు, వ్యాపార స్తులు సహకరించాలని ఆయన కోరారు.

## రూ.3209 ధర పలికిన ఆర్ఎన్ఆర్ ధాన్యం

**దేవరకద్ర,డిసెంబరు18 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు సోమవారం రైతులు 41 కింటాళ్ళ ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.3209 ధర పలికింది.అతి తక్కువగా రూ.2959 ధర పలికింది. అలాగే 17 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అతి ఎక్కువగా కింటాల్‌కు రూ.5427 ధర పలికింది.అలాగే అతి తక్కువగా రూ.5339 ధరపలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ప్రభుత్వం అందించే శిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్దాలి

● నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు18 ప్రభాతవార్త:** ప్రభుత్వం అందించే శిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఉపాధ్యాయులను ఆదేశించారు.సోమవారం మాగనూరు, కృష్ణ మండలాల పరిధిలోని ఉపాధ్యాయులకు రైతు వేదిక మాగనూరులో ఏర్పా టు చేసిన ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ హాజరయ్యా రు.ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్ ద్వారా ఉపాధ్యాయులకు విద్యా బోధనలో మెళకువలు వివరించారు.

## పాలెం వెంకన్నకు బంగారుపూత కిరీటం బహూకరణ



**బిజినేపల్లి, డిసెంబరు 18 ప్రభాతవార్త:** పాలెం అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి దాతలు కుంభహారతి మోహన్‌బాబు, ఇందిర దంప తులు బంగారుపూత కిరీటం అందజేసి మొక్కు తీర్చుకున్న ట్లు ఆలయ కమిటి ఛైర్మన్ జున్నా శేఖర్‌రెడ్డి తెలిపారు. పాలెం వెంకన్న స్వామికి మొక్కుకుని చేపట్టిన కార్యం విజయవంతంగా ఫలించడంతో మొక్కు తీర్చుకున్నట్లు దాతలు సంతోషం వ్యక్తం చేశారు. భక్తులు సమర్పించిన కిరీటాన్ని స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామాను జాచార్యులు అలంకరించి ప్రత్యేక పూజలు చేసి భక్తులను ఆశీర్వదించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు దాతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈఓ రంగారావు, అర్చకులు జయంత్, చక్రపాణి, పాలక మండలి సభ్యులు సొప్పరి బాలస్వామి,గాడి సురేందర్, కుర్మయ్య, రెడ్డిరెడ్డినారాయణరెడ్డి, ఆలయ సిబ్బంది బాబయ్య, శివకుమార్ ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మాత్యులుగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పొన్నం ప్రభాకర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మక్తల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలను వారి దృష్టికి ఎమ్మెల్యే తీసుకువచ్చారు.

## విజయోత్సవ సభలో పాల్గొన్న జీఎంఆర్



**భూత్పూర్,డిసెంబర్ 18, ప్రభాతవార్త:** స్థానిక పట్టణ కేంద్రంలో అయ్యప్ప నారికేలస్వామి వెంకటేశ్వర్‌రావు తన స్వగృహంలో సోమవారం నిర్వహించిన అయ్యప్పపడి పూజ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) పాల్గొన్నారు. స్వామివారి ప్రత్యేక పూజలో కొంతసేపు గడిపారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఎమ్మె ల్యేగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా భూత్పూర్‌లో పలు కార్యక్ర మాల్లో పాల్గొనేందుకు వచ్చిన జీఎంఆర్‌ను అయ్యప్పస్వాములు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాప్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ తదిత రులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ కేవీఎన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటైన విజయోత్సవ సభలో పాల్గొన్నారు.మండలంలోని వివిధ గ్రామల నుంచి నాయకులు,కార్యకర్తలు హాజరై నూతన ఎమ్మెల్యే జీఎం ఆర్‌ను శాలువలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.